వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 275 | శుక్రవారం | 10 మే 2024 | పేజీలు : 08 | వెల రూ. 5



## పర్యావరణ పరిరక్షణ ప్రతీ పౌరుని బాధ్యత

ప్రతి వ్యక్తి తన పుట్టిన రోజు, పెళ్లి రోజు, ఇతర ముఖ్యమైన సందర్భాల్లో ఒక మొక్క నాటాలని, సమాజానికి మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషాశ్రీనివాస్ అన్నారు. తన వివాహ మహోత్సవ సిల్వర్ జూబ్లీ సందర్భంగా శుక్రవారం ఇంటి ఆవరణలో మొక్క నాటారు. భూతాపాన్ని తగ్గించేందుకు, పర్యావరణ సమతుల్యతకు ప్రతీ పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

– వరంగల్ వాయిస్, కాశిబుగ్గ



# టార్గెట్.. ఎర్రబెల్లి



## దయాకర్ రావు భవిష్యత్ ఇక కష్టమే

- ఇంచార్జిగా ఉన్నా ఇరగదీసింది లేదు
- ప్రచారంలో వెనుకబడినా నో కామెంట్
- అన్నీ తానే అంటూనే ఆగం చేస్తున్న మాజీ మంత్రి
- సొంత పార్టీ నేతలతోనూ వైరమే..
- కొండా దంపతులతో కొనసాగుతున్న వార్
- స్వగ్రామంలో కడియంతో లొల్లి..
- సీఎంకు టార్గెట్‌గా మారిన వైనం..
- ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించారంటూ విమర్శలు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయ భవితవ్యంపై నీలినీడలు కమ్ముకున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో విర్రవీగిన ఆయనకు ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆదరణ కరువైంది. పైకి సౌమ్యుడిగా కనిపించినా.. ఇతర నేతల ఎదుగుదలను జీర్ణించుకోలేరని సొంత పార్టీ నేతలే చెబుతున్నారు. టీడీపీలో పనిచేస్తూనే కేసీఆర్‌తో చేతులు కలిపి ఆ పార్టీకి తెలంగాణలో నామరూపాలు లేకుండా చేశారు. అంతటితో అగకుండా బీఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి చేజిక్కించుకున్న ఆయన మొదటినుంచి ఉద్యమంతో పనిచేసిన నేతలు, ప్రజా ప్రతినిధులను తీవ్రంగా వేధించారనే అపవాదు కూడా ఆయనను వెంటాడుతోంది. ప్రస్తుతం ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ సర్వనాశనం కావడానికి ఎర్రబెల్లే కారణమనే చర్చ పార్టీలో కొనసాగుతోంది. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఇంచార్జిగా చెప్పుకొంటున్న ఆయన ఇరగదీసింది లేదు. ప్రచారంలో వెనుకబడినా పెద్దగా స్పందించింది లేదు. మూడు, నాలుగు పెద్ద పేపర్లు, మరో రెండు, మూడు చానళ్ల ప్రతినిధుల మాటలు నమ్మి బీఆర్ఎస్‌ను ప్రజలకు దూరం చేశారన్న ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా ఈ లోక్ సభ ఎన్నికలు దయాకర్ రావు రాజకీయ భవితవ్యానికి గీటురాయిగా మారనున్నాయి.

– వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి


వివరాలు 2లో..



8లో..

## మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

- పేదల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్
- రాజ్యాంగాన్ని మారుస్తానన్న వారిని తరిమికొట్టాలి
- వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య



## అందం చూడవయా..

నగరంలోని అతి ముఖ్యమైన రహదారుల్లో ఒకటైన వరంగల్ స్టేషన్ రోడ్డులో గత మూడు రోజులుగా మురుగు కంపుకొడుతోంది. నగరంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి మురుగు కాలువ ఉప్పొంగి రోడ్డును ముంచెత్తింది. శుభ్రం చేయాల్సిన బల్దియా అధికారులు చేతులెత్తారు. దీంతో ఈ ప్రాంత దుకాణదారులు ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది గ్రేటర్ అందాలు అంటూ చెప్పుకొంటున్నారు.

– వరంగల్ వాయిస్, వరంగల్

# టార్గెట్ ఎర్రబెల్లి

## దయాకర్ రావు భవిష్యత్ ఇక కష్టమే

- ఇంచార్జిగా ఉన్నా ఇరగదీసింది లేదు
- ప్రచారంలో వెనుకబడినా నో కామెంట్
- ఆన్నీ తానే అంటూనే ఆగం చేస్తున్న మాజీ మంత్రి
- సొంత పార్టీ నేతలతోనూ వైరమే..
- కొండా దంపతులతో కొనసాగుతున్న వార్
- స్వగ్రామంలో కడియంతో లొల్లి..
- సీఎంకు టార్గెట్‌గా మారిన వైనం..
- ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్‌ను భ్రష్టు పట్టించారంటూ విమర్శలు



**వరంగల్ వాయిస్, ప్రధాన ప్రతినిధి :** ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరుసార్లు ఎమ్మెల్యేగా.. ఒకసారి ఎంపీగా గెలిచి తనకు ఎవరూ సాటిలేరని నిరూపించుకున్నారు. రాజకీయ ఉద్దండుడిగా పేరు గడించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఎలాంటి రాజకీయ అనుభవం లేని యువ నాయకురాలు మామిడాల యశస్విని రెడ్డి చేతిలో చిత్తుగా ఓడిపోయారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆయనకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. దీనికితోడు ఓటుకు నోటు కేసులో ఎర్రబెల్లి దయాకర్ రావు తనను ఇరికించారన్న కోపంతో సీఎం రేవంత్ రెడ్డి రగిలిపోతున్నారు. ఎన్నికల ప్రచారంలోనూ ఎర్రబెల్లిని టార్గెట్ చేస్తూ తీవ్ర విమర్శలు చేశారు. కోవర్టుగా పనిచేసిన దయాకర్ రావు అడ్రస్ గల్లంతు చేస్తానని వ్యాఖ్యలు చేశారు. అన్నట్టుగానే ఎన్నికల్లో ఏ మాత్రం రాజకీయ అనుభవం లేని యువతిని పోటీకి నిలిపి అన్నంత పని చేశాడు. ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. ఓటమిపాలైన దయాకర్‌రావు ప్రస్తుతం ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. కేడర్ అంతా కాంగ్రెస్ లో చేరారు. అనుచరులందరూ ఎవరి దారి వారు చూసుకుంటున్నారు. అయితే, మాజీ మంత్రి పరిస్థితి ఏంటి అనేది సర్వత్రా చర్చానీయాంశంగా మారింది.

### ఎర్రబెల్లి వేధింపులు..

ఎర్రబెల్లి దయాకర్ రావు ఏ పార్టీలో ఉన్నా ఇతర నేతలను వేధిస్తారనే అపవాదు ఉంది. పార్టీలో సెకండ్ లీడర్ షిప్ ను ఎదగనీవ్వరనే ఆరోపణలున్నాయి. పార్టీలో అన్ని తానై వ్యవహరించాలని చూస్తారనే చర్చ జరుగుతోంది. తెలుగు దేశంలో ఉన్నప్పుడు ఇదేరకంగా వేధించేవారని ఆరోపణలున్నాయి. బీఆర్ఎస్ లో చేరిన తర్వాత కూడా అదే పంథా కొనసాగించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పాలకుర్తిలో సెకండ్ లీడర్ అంటూ లేకుండా చేశారని సొంత పార్టీలో చర్చ నడుస్తోంది. అంతేకాదు, ఆయన ఏపార్టీలో ఉన్నా.. కోవర్టు ఆపరేషన్ చేస్తారనే అపవాదు కూడా ఉంది. ఇవే ఆయన ఓటమికి కారణాలుగా నిలిచాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అంతేకాకుండా బీఆర్ఎస్‌లోనే సీనియర్ నేతలైన మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, నన్నపునేని నరేందర్ ఓటమికి ఎర్రబెల్లి శక్తి వంచన లేకుండా కృషి చేశారనే ఆరోపణలున్నాయి. జనగామలో పల్లా రాజేశ్వర్ రెడ్డిని సైతం ఓడించాలని చూశారని సొంత పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దివంగత ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్‌ను కూడా బతికి ఉన్నప్పుడు వేధించారనే ఆరోపణలున్నాయి. ఎవరినీ ఓర్చుకోరన్న ప్రచారం సాగుతోంది.

### కొండాతో వార్..

కొండా దంపతులతో ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఆది నుంచే రాజకీయ వైరం ఉంది. మొదటినుంచి వారు ఉప్పు నిప్పులాగే ఉండేవారు. కొండా, ఎర్రబెల్లి ఒకరిపై ఒకరు హత్యాయత్నానికి కూడా ప్రణాళికలు రచించుకున్నారని ప్రచారంలో ఉంది. గతంలో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు దయాకర్‌రావు తన పలుకుబడితో కొండా దంపతులను ముప్పు తిప్పలు పెట్టగా తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దయాకర్‌రావును టార్గెట్‌గా చేసింది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇటు కొండా దంపతులు, అటు దయాకర్‌రావు ఆ పార్టీలో చేరి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.



అయితే, ఒకే ఒరలో రెండు కత్తులు ఇమడ లేవు అన్నట్లుగా కొండా దంపతులు తిగిరి సొంత గూటికి చేరుకున్నారు. కాంగ్రెస్‌లో చేరిన కొండా సురేఖ 2018 ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఆ ఎన్నికలో దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రి అయ్యారు. దీంతో మళ్లీ కొండా దంపతులే టార్గెట్‌గా ఎర్రబెల్లి పావులు కదిపారు. ఇప్పుడు దయాకర్ రావు పాలకుర్తిలో ఓడిపోయారు. కొండా సురేఖ వరంగల్ తూర్పు నుంచి గెలిచి మంత్రి అయ్యారు. మరి కొండా దంపతులు తమ అగర్భ శ్రతువు దయాకర్‌రావును టార్గెట్ చేస్తారా.. లేదా వదిలేస్తారా చూడాలి..? జిల్లాలో కొండా వ్యూహాన్ని దయాకర్‌రావు ఎలా చేధిస్తారో వేచి చూడాల్సిందే..

### పాలకుర్తిలో షాక్..

పాలకుర్తి.. పోరాటల పురిటిగడ్డ. నిజాం ఆరాచకాలపై ఎదురొడ్డి పోరాడిన చాకలి ఐలమ్మ పుట్టిన గడ్డ. అదే స్ఫూర్తితో 26 ఏళ్ల యువతి మామిడాల యశస్వినిరెడ్డి 46 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావును అసెంబ్లీ ఎన్నికల్లో మట్టికరిపించారు. ఈ ఎన్నికల్లో యశస్వినిరెడ్డి పాలకుర్తి నియోజకవర్గం నుంచి 50 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిచి ఎర్రబెల్లి సామ్రాజ్యాన్ని బద్దలు కొట్టింది. మంత్రిగా ఉన్నప్పుడు దయాకర్‌రావు ఆయన అనుచరుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండాపోయింది. కాంగ్రెస్ నేతలను టార్గెట్ చేస్తూ అనేక కేసుల్లో ఇరికించారు. వారిని ముప్పు తిప్పలు పెట్టారు. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ వారికి అండగా నిలిచే పెద్ద దిక్కు లేకుండా పోయింది. ఈ సమయంలో కార్యకర్తలకు ఆక్సిజన్‌లా మారారు అనుమాండ్ల ఝాన్సీరెడ్డి. ఈమె అమెరికాలో స్థిరపడినప్పటికీ సొంతగడ్డకు ఎప్పటి నుంచో సేవ చేస్తున్నారు. అయితే, ఈ సారి ఎన్నికల బరిలో నిలవాలని నియోజకవర్గంలో విస్తృతంగా తిరిగారు. కేవలం 26 రోజుల ముందే నియోజకవర్గంలో కాలుమోపి ప్రజాదరణ పొందారు. అయితే, ఓడిపోతానని ఊహించని దయాకర్ రావు ఝాన్సీరెడ్డి పౌరసత్వం సాకుతో కాంగ్రెస్ నుంచి టిక్కెట్ దక్కకుండా చేశారు. దీంతో ఝాన్సీరెడ్డి ఆమె కొడలు మామిడాల యశస్వినిరెడ్డిని బరిలో దించారు. ఎన్నికల సమయంలో అత్తాకొడలుపై ఎర్రబెల్లి అనేక ఆరోపణలు చేశారు. తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఎన్నికల ముందు రోజు వారిని స్థానికంగా లేకుండా చేయాలని పోలీసులతో వారిని తొర్రూరు నుంచి బయటకు వెళ్లగొట్టాలని ప్రయత్నం చేశారు. ఇద్దరు మహిళలు రోడ్డుపైకి వచ్చి దయాకర్ రావు ఆరాచకాన్ని ప్రజలకు వివరించారు. ప్రజల్లో సానుభూతి రావడంతో పాటు భారీ మెజార్టీతో యశస్వినిరెడ్డి గెలిచారు. ఆమె ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. అయితే, ఇన్ని రోజులు తమ కార్యకర్తలను, తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిన మాజీ మంత్రి దయాకర్‌రావును, బీఆర్ఎస్ నాయకులను వదిలేస్తారా..? లేదంటే వారిని టార్గెట్ చేస్తారా..? వారి దందాలను ఒక్కొక్కటిగా బయటకి తీస్తారా..? అనేది నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. అనుకున్నట్టుగానే కాంగ్రెస్ నియోజవర్గ ఇంచార్జి ఝాన్సీరెడ్డి బీఆర్ఎస్ నుంచి నాయకులను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ కొరకరాని కొయ్యగా మారుతున్నారు. ప్రధానంగా దయాకర్‌రావుకు అనుచరులుగా ఉన్నవారిని తమవైపునకు తిప్పుకునేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుతున్నారు. ఇందులో భాగంగా చేరికలకు తెరతీశారు. ఒక్కొక్కరిని పార్టీలో చేర్చుకుని దయాకర్ రావును ఒంటరి చేయాలనే ఎత్తుగడతో ఝాన్సీరెడ్డి ముందుకు సాగుతున్నారు.

### కడియంతో లొల్లి..

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ప్రత్యర్థి పార్టీ నేతలతోనే కాదు.. సొంత పార్టీ నేతలతోనూ వైరం ఉంది. తాజాగా స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరికి.. దయాకర్‌రావుకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటున్నది. వీరిద్దరు గతంలో తెలుగుదేశం పార్టీలో పనిచేశారు. అప్పుడు శ్రీహరి మంత్రిగా, దయాకర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నారు. అయితే వీరద్దరికీ అప్పటి నుంచే పడదు. ఇప్పుడు దయాకర్ రావు ఓడిపోయి శ్రీహరి విజయం సాధించడం ఆయనకు మింగుడు పడని అంశంగా మారింది. తాజాగా కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆయనకు మంత్రి పదవి కూడా వచ్చే అవకాశం ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున వరంగల్ స్థానం నుంచి కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య బరిలో నిలచింది. ఆమెను ఓడించేందుకు దయాకర్ రావు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారు. ఇది గమనిస్తున్న శ్రీహరి పార్లమెంట్ ఎన్నికల తర్వాత సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ అంశాలన్నింటినీ తీసుకెళ్లే అవకాశం ఉందని సమాచారం. అంతేకాదు, దయాకర్ రావు మంత్రిగా ఉన్నప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేలను కూడా చిన్నచూపు చేసేవారని, లోపాయికారి నిర్ణయాలతో వారిని ఇబ్బందులకు గురి చేసేవారన్న ప్రచారం ఎర్రబెల్లికి మైనస్ గా మారనుంది. ఈ నేపథ్యంలో సొంత పార్టీ నేతలు కూడా మాజీ మంత్రిపై గుర్రుగా ఉన్నట్లు సమాచారం. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఎర్రబెల్లి దయాకర్ భవితవ్యం ఏంటన్నది తేలనున్నది.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ ఎస్ పార్టీకి చెందిన డివిజన్ లోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్సీ కొండా మురలీధర్ రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొండా మురళి స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్తినేని రామమూర్తి, మండల లక్ష్మయ్య, డాక్టర్ పోతు దర్శనం, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, బోలికొండ విజయలక్ష్మి, కేంచ రమేష్, వంగరి శ్రీనివాస్, పాకాల మనోహర్, కత్తెరపల్లి వేణు, చిమ్మని చంద్రమౌళి, దేవునూరి వెంకటేశ్వర్లు, ఆడెపు రఘు, ఏలుగు అశోక్, గుండు నవీన్ కుమార్, బీఆర్ఎస్, టీడీపీలకు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీలో



చేరారు. ఈ సందర్భంగా 42 వ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని గుండు చందన పూర్ణచందర్ కోరగా కొండా మురళి సానుకూలంగా స్పందించారు.

## 48 గంటలు మద్యం దుకాణాలు బంద్

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్ వాయిస్, క్రైం :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో లోక్ సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు 48 గంటల పాటు మద్యం దుకాణాలు మూసివేయాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని సూచించారు. ఎవరైనా ఉత్తర్వులను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## మంగళగిరిలో వరంగల్ వాసి ప్రచారం



**వరంగల్ వాయిస్, మంగళగిరి :** ఆంధ్రప్రదేశ్లో జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని చిన్నబడ్లపూడి గ్రామంలో లోకేష్ బాబు గెలుపు కోసం నందమూరి సుహాసినితో కలిసి ఇంటింటికి వెళ్లి లోకేష్‌ను గెలిపించాల్సిందిగా చిలువేరు రవీందర్ ఓటు అడగడం జరిగింది. రాష్ట్ర పరిస్థితులను. రాజధాని లేని రాష్ట్రాన్ని, వాటి పరిస్థితులను ప్రజలకు వివరించుకుంటూ లోకేష్ బాబుకు భారీ మెజార్టీవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అదిలాబాద్ లోక్‌సభఅధ్యక్షుడు గొల్లపల్లి ఆనంద్, అదిలాబాద్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి పెరుగు ఆత్మరామ్, వరంగల్ తూర్పు నియోజకవర్గం నాయకులు తెలుగుదేశం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి చిలువేరు రవీందర్, స్థానిక ప్రజలు, తెలుగుదేశం స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 34వ డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, డివిజన్ ఇంచార్జులు, మాజీ కార్పొరేటర్ యాకూబ్ పాషా ఆధ్వర్యంలో కొండా దంపతుల ఆదేశాను ప్రకారంగా కడియం కావ్య చేతు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలు ప్రజలను కోరారు. డబ్బు చప్పులతో వాడవాడకు, గడపగడపకు, ఇంటి ఇంటికి పోయి ప్రచారం చేశారు. ఈ ప్రచారంలో డివిజన్ ఇంచార్జిలు పగడాల సతీష్, కొయ్యడ ఉమా, కన్నోజు లావణ్య, కొనకంచి కృష్ణకుమారి, సంతోషిణి నవీన్, కిరణ్, అజీరా, అంజమ్మ, రాజేష్, ఉమా స్వరూప, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎంతో కాంగ్రెస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శివనగర్‌లో మోడల్ ఈవీఎంతో మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ ఓటర్లను కలుస్తూ, ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వినియోగించుకోవాలని, వృద్ధులు, వికలాంగులకు, తమ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహాయంగా ఉంటారన్నారు. కొండా దంపతుల సూచన మేరకు, కడియం కావ్యకు అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కొరారు.

## బాణా సంచా కాల్చిన బీజేపీ నేతలపై కేసు నమోదు

**వరంగల్ వాయిస్, పరకాల :** లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున ఎలక్షన్ కమిషన్ నిబంధనలను ఉల్లంఘించి బీజేపీక నాయకులపై కేసు నమోదైంది. నిన్న బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో భాగంగా పరకాల బస్టాండ్ సెంటర్ వద్ద రోడ్డుపై వాహనదారులకు రాకపోకలకు ఆటంకాలు కలిగిస్తూ పటాసులు పేలుస్తూ, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన బీజేపీ పట్టణ నాయకులు జక్కుల తిరుపతి, రాజపుత్ సూర్యలపైన ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు గాను కేసు నమోదు చేసినట్లు సీఐ రవిరాజు తెలిపారు.

# అభివృద్ధి బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యం

### బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** రాహుల్ ప్రధాని అయ్యేది లేదు.. రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చేది లేదని, అభివృద్ధి పనులు జరగాలంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని వంగపహడ్, హసన్ పర్తిలలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు ఆశీర్వదిస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయాలని కోట్లాడుతానన్నారు. వరంగల్ పార్లమెంట్ సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తానని తెలిపారు. గత పది సంవత్సరాల మోడీ పాలనలో శాంతి నెలకొందని, మోడీ ప్రభుత్వంలో నాలాంటి వాళ్లు ఎంపీగా ఉంటే మీ సమస్యలు అన్నీ తిరుస్తామనే హామీ ఇచ్చారు. ఢిల్లీలో మోడీని, వరంగల్ లో నన్ను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. పేద వర్గాల సమస్యలు తెలిసిన వాడిని, కేంద్రంలో కూడా పేదరికం నుంచి వచ్చిన బీసీ బిడ్డ ప్రధాన మంత్రిగా ఉన్నారు. మీ సమస్యలు పరిష్కారం చూపించగలగే సత్తా ఉన్న పార్టీ బీజేపీ మాత్రమేనని అన్నారు. నేను వరంగల్ ప్రజలకు కొత్త ఏమీ కాదని, కులంతో, మతంతో, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు నన్ను ఆదరిస్తున్నారని తెలిపారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఇక్కడ ప్రజలకు పెద్దగా తెలియదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నుంచి వచ్చే వ్యక్తి కడియం శ్రీహరి బొమ్మ పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తుంది. కడియం శ్రీహరి నే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు.. ఆయన కూతురుని ఎలా నమ్ముతారని విమర్శించారు. కడియం కావ్యను సొంత పార్టీ ఎమ్మెల్యేలు కూడా వారి మనిషి అని అంగీకరించడం లేదు, ఎందుకంటే మళ్లీ ఎప్పుడు పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్తారనే భయం ఉందన్నారు. నా వ్యక్తిత్వం దెబ్బతిసే విధంగా మాట్లాడే కడియం శ్రీహరికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో కడియం శ్రీహరి చరిత్ర కంచికేనని అన్నారు. రేవంత్ రెడ్డి పాలన అస్తవ్యస్తంగా తయారైంది. ప్రజలకు మంచి చేయమని కాంగ్రెస్ కి పట్టం కడితే హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుండు. నన్ను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత మీదేనని అన్నారు. వర్ధన్నపేటలో 2014, 2018 ఎన్నికల్లో నాకూ ఇచ్చిన మెజారిటీ మళ్లీ తిరిగరాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మరావు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, హసన్ పర్తి జడ్పీటీసీ సునీత, కార్పొరేటర్ గురుమూర్తి శివ కుమార్, పాక్స్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, బుద్ధే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గ 19వ డివిజన్ లో వరంగల్ తూర్పు శాసనసభ్యురాలు, దేవదాయ శాఖ, అటవీ శాఖ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణ లతభాస్కర్, 19వ డివిజన్ ఇంచార్జి మేడిది మధుసూదన్, 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో డివిజన్లలో పలు బ్లాకుల ఇంటింటి తిరుగుతూ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూచన రవీందర్, అంబి సాంబరాజు, మాదినేని మల్లేశం, ఓసిటీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, వేముల నాగరాజు, పద్మ గంగాధర్, దుగ్యాల రాము, సిలువేరు రాజు, గణిపాక సుధాకర్, వెంకటేశ్వర్లు, గణిపాక కిరణ్, పల్లకొండ హరికుమార్, సందీప్, గణిపాక బాను, పల్లకొండ వినోద్, సుభాని, జంగం ప్రభాకర్, దాసి మధు, పాలకుర్తి హరి, రేపూడి కిరణ్, మామిడి ముత్తయ్య, వంగరి చంద్రశేఖర్, జంగం మల్లేశం, దూడపాక పద్మక్క, సుల్తానా సమ్మక్క, సిలువేరు రాజేష్, సుభాని, దూడపాక పద్మ, పలు బూత్ ల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపునకు శ్రమిద్దాం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** సీపీఐ, సీపీఎం బలపరిచిన వరంగల్ లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం సీపీఐ, సీపీఎం పాలకుర్తి నియోజకవర్గం స్థాయి సమావేశం లయన్స్ భవన్ లో సీపీఎం, సీపీఐ మండల కార్యదర్శులు ఎండీయాకుబ్, బంధు మహేందర్ ల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి, తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఎం పార్టీ జిల్లా నాయకులు బొల్లం అశోక్, జనగామ జిల్లా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ రామచంద్రయ్య, సురేందర్ రెడ్డి, పెదగాని సోమయ్య, సంచు సంతోష్, జీడి ఎల్లయ్య, గాజు యాకయ్య, మాచర్ల సారయ్య, చిట్యాల సోమన్న, సోమసత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, హెూమ భిక్షపతి, జమ్మల శ్రీను, మార్క సాంబయ్య, గణపురం లక్ష్మణ్, మంగళపల్లి మల్లయ్య, ప్రభాకర్, చారి, దుర్గయ్య, ఆమీర్ ప్రజా నాట్య మండలి కళాకారులు ఆరెల్లి రవి, బోరా స్వామి, కేతరాజు పుల్లయ్య, గజ్జి రామ్మూర్తి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి


### టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలోని 27 డివిజన్‌లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్ద ఎత్తున ర్యాలీ తీశారు. అబ్బని కుంట, యాకూబ్ పుర, దయానంద కాలనీ, రామ్ కి కాలనీ, గోవిందరాజు గుట్ట, ఎల్బీఆర్ కాలనీ, శ్రీకృష్ణ కాలనీ, గిర్మాజీపేట్ లో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, వరంగల్ లోక్ సభ సభ్యురాలిగా కడియం కావ్య ను ఎన్నుకున్నట్లయితే వరంగల్ తూర్పు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన కొద్ది నెలలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఒప్పించి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగపురి సంజయ్ బాబు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ భాషాపాక సదానందం, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొగలగాని రంజిత్, మహిళా కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షురాలు గూడ శారద, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుల్లపల్లి రామకృష్ణ, జారతి వెంకట్, ఎర్రం కమల్, మంద శ్రీనివాస్, సర్దార్ జస్పీర్ సింగ్, పోలే పాక విశాల్ బాబు, పోలేపాక యాకోబు, కట్కూరి అన్వేష్, కొమ్ము అమర్, గూడ గోవర్ధన్, గుంధం సురేందర్, దౌడు నాగరాజ్, ఎండీ నహిమ ఫర్జానా, ఇనుముల విజయ, జహీరా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌కు అండగా నిలబడాలి

## కార్పొరేటర్ మరుపల్ల రవి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈనెల 13న జరిగే లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సుధీర్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి కోరారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి ఓటర్లను కలుసుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తమ ప్రభుత్వంలో ప్రజలు అడగకుండా ప్రజా సమస్యలను అర్థం చేసుకొని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బీదవారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. నేటి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా తుంగలో తొక్కి మాటల గారడీతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారన్నారని విమర్శించారు. నేటి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మడం లేదని, కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ కు అండగా ఉండాలన్నారు. పార్లమెంటు అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ, కార్యదర్శి వనం కుమార్, నాయకులు కోరే కృష్ణ, అంకం దేవానంద్, పెర్న రవి, మరుపల్ల గౌతమ్, సాదుల రంజిత్, పోలపాక రాజన్ బాబు, కళ్యాణ వెంకటేశ్వర్లు, గజ్జి సాంబయ్య, శక్తి మోహన్, కుండే రాజు, గోనె మధు, పోలె పాక మల్లేశం, ఎండీ వహీదా, కొలుపుల చంద్రకళ, ఆవునూరు సునీత, చీర రమేష్, కుందె క్రాంతి, చింతపట్ల ప్రశాంత్, పాల రంజిత్, మంద నవీన్, వేల్పుగొండ నర్సింగం, మంద బాబు, వేల్పుగొండ రంజిత్, నరిగె సదానందం, సామల బాబు, మాటేటి సారయ్యలు ఉన్నారు.

## కావ్య విజయాన్ని కోరుతూ సీపీఐ ప్రచారం



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** ఇండియా కూటమిలో భాగంగా వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు కోరారు. కడియం కావ్య విజయాన్ని కాంక్షిస్తూ హసన్ పర్తిలో శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల గౌరవం లేని దళిత, గిరిజన,మైనారిటీల వ్యతిరేక పార్టీ అయిన బీజేపీని ఎన్నికలలో ఓడించాలని అన్నారు. నిరుద్యోగులకు, రైతులకు న్యాయం చేయలేని బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. విద్యావంతురాలిగా, వైద్యురాలిగా సేవలందించిన కడియం కావ్యను పార్లమెంట్ కు పంపిస్తే ఈ ప్రాంత ప్రజల గొంతును పార్లమెంట్ లో వినిపిస్తుందన్నారు. హసన్ పర్తి సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, బీకేఎంయూ జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి, బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు ఎన్.రాజమౌళి, ఎర్ర కుమార స్వామి, రాజకుమార్, చంద్రమౌళి, ఎర్ర నాగరాజు, భరత్, షేక్ బాబు, అజయ్, ఆర్.తిరుపతి పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని ఓడించండి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఈ నెల 13న రాష్ట్రంలో జరగబోవు లోక్ సభ ఎన్నికల్లో దేశ ద్రోహ బీజేపీ మోడీ ప్రభుత్వాన్ని ఓడించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు ప్రజలను కోరారు. మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలు కేంద్రంలో అధికారాన్ని అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమై హింస, బల ప్రయోగంతో పరిపాలన సాగించిందని ఆయన విమర్శించారు. 250 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను, మూసి వేయడమే కాక ప్రధాన రంగాలైన నౌక, వైమానిక, జాతీయ రహదారులను బడా కార్పొరేట్ దోపిడిదారులైన అంబానీ, ఆదానీలకు దారాదత్తం చేసిందని ఆయన మండిపడ్డారు. అంతేకాక గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పేరుతో దేశానికి అన్నం పెట్టే రైతుల లక్షలాది ఎకరాల భూములను అదానికి అప్పగించిందని ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర హక్కు చట్టం, రుణ విమోచన చట్టం కోసం ఢిల్లీకి బయలుదేరిన రైతులపై శత్రు దేశాలపై దాడి జరిపినట్టుగా రైతులపై దాడి చేసిందని ఆయన విమర్శించారు. రైతులకు ఐదు లక్షల కోట్ల రుణమాఫీ చేయకుండా ప్రభుత్వ బ్యాంకులను దోచుకున్న పెట్టుబడిదారులకు 20 లక్షల కోట్ల రూపాయలు మాఫీ చేసిందన్నారు, కాశ్మీర్ మణిపూర్ ప్రజలపై మరణ హోమం జరిపి వేలాది ఎకరాలను అదాని అంబానీలకు బహుమతిగా ఇచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తూ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని మరోసారి బీజేపీకి అధికారం ఇస్తే భారత రాజ్యాంగం స్థానంలో అమానవీయ మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా అమలు చేస్తుందని అంటూ బీజేపీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలను అడ్డుకునేందుకు ఆ పార్టీని ఓడించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

## కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా ములుగు జిల్లా వాసి రాణా ప్రతాప్



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** కరీంనగర్ లోక్ సభ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గట్టు రాణాప్రతాప్ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. రాణా ప్రతాప్ స్వగ్రామం ములుగు జిల్లా లక్ష్మి దేవి పేట, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాల బండారుపల్లిలో ప్రాథమిక ఉన్నత విద్యాభ్యాసం చేసిన రాణా ప్రతాప్, డిగ్రీ వరంగల్ లాల్ బహదూర్ కళాశాలలో పూర్తి చేశాడు. అలాగే ఎంఏ ఇంగ్లీష్ లిటరేచర్ ను కాకతీయ యూనివర్సిటీలో పూర్తి చేశాడు. రాణా ప్రతాప్ కు ఆరో తరగతి నుంచి రాజకీయాలంటే ఆసక్తి, లాలు ప్రసాద్ యాదవ్ ను ఆదర్శంగా రాణా తీసుకున్నాడు. రామ్ మనోహర్ లోహియా జీవితాన్ని అధ్యయనం చేశాడు. ఏఐఎస్ఎఫ్ లోను క్రియాశీలకంగా పనిచేశాడు. తద్వారా సోషలిస్ట్ రాజకీయాల వైపు ఆకర్షితుడై సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో చేరి ప్రస్తుతం కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ యువత ఒక మంచి ఉద్దేశంతో రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. తాను సామాన్య నిరుపేద కుటుంబం నుండి వచ్చానని, ప్రస్తుతం కరీంనగర్ ఎంపీగా పోటీ చేసే అవకాశం లభించిందని అన్నారు. రాజకీయాల్లో సమూల మార్పులు తీసుకురావడానికి యువత ఒక ఉద్యమంలో ఒక తరంగంలా కదిలి రావాలని కోరారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించి చెరకు రైతు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాగా అభ్యుదయ భావాలతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న నిరుద్యోగ యువకుడు రాణాప్రతాప్ ను పలువురు అభినందిస్తున్నారు.

## బీజేపీలో చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రమణా రెడ్డి, పరకాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షుడు, వైశ్య సంఘ మండల అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి బెజ్జంకి కరుణాకర్, ఎల్లంకి రవీందర్, పున్నం చందర్, పున్నం ఆనంద్ తదితరులు బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి అరూరి రమేష్ బీజేపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ జయంత్ లాల్, కార్యదర్శి ఎర్ర రామన్న, బీజేపీ నాయకులు దగ్గు విజేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సుధీర్ కుమార్‌ను గెలిపించాలి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** భూపాలపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ శాయంపేట మండలంలోని వసంతపూర్, ప్రగతి సింగారం, పత్తిపాక గ్రామాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని వరంగల్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి కోరారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారపల్లి సుధీర్ కుమార్ నుగెలిపించాలని పలు గ్రామాల ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుసుమ శరత్, మైలారం ఎంపీటీసీ గడిపే విజయ విజయ్ కుమార్, తహరాపూర్ ఎంపీటీసీ గొట్టిముక్కుల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, మైలారం మాజీ సర్పంచ్ అరకిల్ల ప్రసాద్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాజిరెడ్డి, ప్రగతి సింగారం మాజీ సర్పంచ్ సుమలత రమణారెడ్డి, శాయంపేట మాజీ సర్పంచ్ వల్పదాస్ చంద్రమౌళి, మండల నాయకులు మారపల్లి మోహన్, ధైనంపల్లి కరుణ బాబు, పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, వసంతపూర్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి శాయంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓటు హక్కే కాదు.. మన బాధ్యత




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఓటు హక్కు మన బాధ్యతగా గుర్తించి ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని ఓటు హక్కే కాదు మన బాధ్యత కూడా అని సామజిక వేత్త, ఓటర్ చైతన్య పోరాట యోధుడు నిమ్మల శ్రీనివాస్ , విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వాకర్స్ కు రికార్డ్ సర్వీసెస్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సురేష్ తో కలసి ఓటర్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ మనలను పరిపాలించే నాయకుడిని ఎన్నుకునే ఆయుధమే ఓటు అని, విద్యావంతులమైన మనం మన బాధ్యతగా 13న మనతో పాటు మన కుటుంబ సభ్యులతో వెళ్లి ఓటు హక్కును ఉపయోగించుకోవాలన్నారు. ఓటు వేయడంలో అలసత్వం వహించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వాకర్ అధ్యక్షులు దొంతి తిరుపతి రెడ్డి, బైరి సోమన్న, ఆర్ట్స్ కాలేజ్ వాకర్స్ పరపతి సంఘం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, తోట భిక్షపతి, రమేష్, మల్లేశం, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, సంపత్, అశోకరెడ్డి, మల్లారెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పరిశ్రమ పరిరక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలి

### తాటిపాముల వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మోడీ సర్కార్ బట్టల మిల్లుల అధిపతులకు లాభాలు చేకూర్చేందుకు చేనేత రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసినందున చేనేత మనుగడకే ముప్పు వాటిల్లిందన్నారు. గతంలోఉన్న ఆల్ ఇండియా హైండ్లూమ్ బోర్డ్ ను, నేతన్నలకు సంక్షేమ పథకాలను రద్దుచేయడం, నూలు పట్టు రంగులు రసాయనాలు, ముడిసరుకులపై చేనేత వస్త్రాలపై జీఎస్టీ పేరుతో పన్నులువిధించడంతో దేశవ్యాప్తంగా చేనేతపై ఆధారపడిన కోటికి పైగా కుటుంబాల మనుగడే ప్రశ్నార్థంగా మారిందన్నారు. రూ.45 లక్షల కోట్ల కేంద్ర భారీ బడ్జెట్ లో భిక్షం వేసినట్లు కేవలం రూ.200 కోట్లు మాత్రమే చేనేతకు కేటాయించి చేనేతను నిర్మూలించేందుకే కంకణం కట్టుకొని నేతన్నల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారికి ఈ ఎన్నికలలో గుణపాఠం తప్పదన్నారు. చేనేతకు చేయూతనందిస్తామని హామీ ఇచ్చిన ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గెలిపించాలని నేతన్నలకు చేనేత శ్రేయోభిలాషులకు ప్రజలందరికి వెంకట్రాములు విజ్ఞప్తి చేశారు.

## గుత్తి కోయల గూడెంలో వైద్య శిబిరం



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** అడవుల్లో నివసించే గుత్తి కోయలు స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ చీర్ల శ్రీకాంత్ కోరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రం శివారు ఆరు కిలోమీటర్లు దూరంలోని తొర్రి చింతలపాడు, 12 కిలోమీటర్ల దూరంలో గల రోలు బండ అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న గొత్తి కోయగూడాల్లో శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చీర్ల శ్రీకాంత్ సిబ్బందితో కలిసి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గుత్తి కోయల చిన్నారులకు వ్యాధి నిరోధక టీ కాలను వేయించారు. గర్భిణీలు, బాలింతలకు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. గూడాల్లో ఏ సింటమాటిక్ ఫీవర్ సర్వేను చేపట్టి మెత్తం 62 మందికి పరీక్షించి, వారికి రక్త పరీక్షలను నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడెంలోని ప్రజలకు మలేరియా, డెంగీ, డయేరియా, టైఫాయిడ్, కామెర్లు, అలాగే సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా, వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలుపై ఆరోగ్య అవగాహన కల్పించారు. ఇంటి చుట్టు ప్రక్కల నీరు నిలువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట హెచ్ వీ పుష్పకుమారి, ఏఎన్ఎంలు స్వప్న, కనక లక్ష్మి, ఎల్ టీ కృష్ణ, ఆశా కార్యకర్తలు సరోజన, సౌజన్య, కవిత, సంపూర్ణ, ఇందిర, అటెండర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విస్తృత ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని 04వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ప్రజలను కోరారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు శుక్రవారం 04 వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపే ధ్యేయంగా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ 4వ డివిజన్ లోని పలు కాలనీలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బసవ జయంతి వేడుక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వీరశైవ లింగాయత్ సమాజానికి ఆరాధ్యులైన మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకను శుక్రవారం శ్రీదేవి ఏషియన్ మాల్ వెనుక వైపు గల సాయిబాబా దేవాలయం ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సంక్షేమ సంఘం ధ్వజారోహణం కార్యక్రమం నిర్వహించారు.

## రసాయన శాస్త్రంలో రాజ్ కుమార్‌కు డాక్టరేట్



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** మారుమూల ప్రాంతానికి చెందిన గిరిజన బిడ్డ రసాయన శాస్త్రంలో విశేష ప్రతిభ కనబరిచి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించడంతో డాక్టరేట్ అందుకున్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామపంచాయతీ పరిధి వీర్లపల్లి కి చెందిన నగావత్ రాజ్ కుమార్ ప్రాథమిక ,ఉన్నత విద్యను స్థానికంగా పూర్తి చేశారు. ఇటీవల రసాయన శాస్త్ర విభాగంలో డిసైన్ అండ్ సింథసిస్ ఆఫ్ యాంటీ క్యాన్సర్ స్క్రీనింగ్ అనే అంశంపై సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించడంతో హైదరాబాద్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ రాజ్ కుమార్ కు డాక్టరేట్ ప్రకటించారు. ప్రొఫెసర్ నరసింహ స్వామి పర్యవేక్షణలో రాజ్ కుమార్ పరిశోధన పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాదులో ప్రముఖ సంస్థలో రసాయన శాస్త్ర విభాగం శాస్త్రవేత్తగా రాజ్ కుమార్ పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి డాక్టరేట్ సాధించేవరకు ఎదిగిన రాజ్ కుమార్ ను గ్రామస్తులు అభినందించారు

## మామిండ్ల రాజు ఇంటింటి ప్రచారం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ లోక్ సభ ఎన్నికల సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు 31వ డివిజన్ లోని 120 బూత్ లో ఇంటింటి ప్రచారంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు పాల్గొని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతోని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి పి ఐ జిల్లా నాయకులు వేల్పుల సారంగపాణి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి మోసగాడు, దగాకోరు

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



వరంగల్ వాయిస్, వర్ధన్నపేట : వరంగల్ లోక్ సభ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజక వర్గంలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో ఐనవోలు మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ పాల్గొన్నారు. డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ తన గెలుపు తధ్యం అయ్యిందని, మెజార్టీ కోసం వేచి చూడాలన్నారు. మీతో పాటు నేను ఒక కార్యకర్త వలే ఉంటానని తెలిపారు. దేశ చరిత్రలోనే మాయని మచ్చ కడియం శ్రీహరి అని, కడియం శ్రీహరి చేసిన మోసాన్ని ముక్త కంఠంతో తిప్పి కొట్టాలన్నారు. 2001 నుంచి కేసీఆర్ తో ముఖ్య కార్యకర్తగా పార్టీలో విశ్వాసం తో పనిచేసాను అందుకే నాకు టికెట్ కేటాయించారన్నారు. రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమని, తప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి తగిన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఓటమి భయంతోనే దేశ ప్రధాని మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వరంగల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి ఇది నా గెలుపు కాదు ప్రతి కార్యకర్త గెలుపు గా భావిస్తాను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాయ మాటలను నమ్మి కాంగ్రెస్ కు ఓటు వేసి గెలిపించారు. చేసిన తప్పు సరిదిద్దుకునే సమయం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే కాంగ్రెస్ పార్టీ వాళ్ళను తరిమి కొడుతామన్నారు. ప్రతి కార్యకర్త కు అండగా ఉంటానని తెలిపారు. రేవంత్ రెడ్డి మోసగాడు, దగా కోరని, ఎక్కువ రోజులు ముఖ్య మంత్రిగా కొనసాగడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలో నే కూలిపోతుందని తెలిపారు. నిఖార్సైన మాదిగ బిడ్డ సుధీర్ కుమార్ అని, ఆయనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వర్ధన్నపేట ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మోడీకి మరోసారి అధికారం ఎందుకు ఇవ్వాలి?

### తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సూటి ప్రశ్న



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** కేంద్రంలో గత పదేళ్లు మోడీ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజల ఏ మౌలిక సమస్యలు పరిష్కరించకుండా హిందూ ముస్లిం ప్రజల మధ్య వైషమ్యాలు పెంచుతూ మూడోసారి తమకే అధికారం ఇవ్వాలని కోరుతోంది, ఈ ప్రభుత్వానికి మరొకసారి ప్రజలు ఎందుకు ఓటు వేయాలని టీపీజాక్ నాయకులు ప్రశ్నించారు. నర్సంపేట పట్టణంలో టీపీ జాక్ ప్రచురించిన మోడీ ప్రభుత్వానికి 30 ప్రశ్నలతో కూడిన కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. తెలంగాణ పీపుల్స్, జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా కోకన్వీనర్ జనగాం కుమారస్వామి, టీజేఎస్ నాయకులు జావిద్ లు మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు పెరిగాయని, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతుంటే కేంద్రం ఎందుకు కట్టడం చేయలేక పోయిందని వారు ప్రశ్నించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంవత్సరానికి రూ.2 లక్షల 72 కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం 73 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని, ప్రజలు కోరుకున్న విధంగా పట్టణ ఉపాధి హామీ చట్టం చేయలేదని విమర్శించారు. భారత రాజ్యాంగం ఇచ్చిన ప్రాథమిక హక్కులను మోడీ ప్రభుత్వం హరించి ప్రజాసంఘాల నాయకులపై ఉపా లాంటి అక్రమ కేసులు బనాయించిందని, వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ హక్కుల విలువల రక్షణ కోసం మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజాల రాజు, పిట్టల సురేందర్, సాంబరాతి మల్లేశం, బాబా షరీఫ్, జనగాం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ అప్పయ్య ఆకస్మిక సందర్శన



**వరంగల్ వాయిస్, ములుగు :** గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటగా ఇటీవల నిర్మించిన బర్త్ వెయిటింగ్ వార్డుని పరిశీలించి, ముందు ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా వైద్య అధికారి డాక్టర్ చంద్రకాంతిని ఆదేశించారు. తర్వాత ఓపీ రిజిస్టర్ ను, గర్భిణీ స్త్రీల రిజిస్టర్, అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్స్ లను కూడా పరిశీలించి, ఈరోజు డెలివరీ డేట్ ఉన్న మౌనిక అనే గర్భిణికి ఫోన్ చేసి, డెలివరీ అయింది లేనిది తెలుసుకోవడం జరిగింది. ఆమె అక్క సమాధానం ఇస్తూ మౌనిక అనే గర్భిణి ఈనెల 8న వరంగల్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ ద్వారా మగ బిడ్డకు జన్మనిచ్చింది అని తెలుపగా, డీఎంహెచ్ఓ ఆరోగ్యశాఖ సిబ్బంది మీకు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించండని చెప్పినప్పటికీ మీరు ఆత్రుతతో ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించడం జరిగింది. ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. దీనివల్ల మీరు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఆమెకు ఆపరేషన్ వల్ల ముందు, ముందు అనర్థాలు ఏర్పడే అవకాశం ఉందని వివరించారు. దీని దృష్టిలో పెట్టుకొని సంబంధిత సూపర్ వైజర్ లక్ష్మిని మందలించగా, ఆమెకు మన ఆశలు, ఏఎన్ఎంలు చెప్పినప్పటికీ, తల్లిగారి ఊరైన వరంగల్ కు వెళ్లారని వివరించారు. ఈ నెలలో 14 డెలివరీలు ఉండగా ఇప్పటివరకు మూడు డెలివరీలు అయ్యాయని వైద్యాధికారి వివరించారు. డీఎంహెచ్ఓ కల్పించుకొని వారం రోజుల నుంచే గర్భిణీ స్త్రీలకు ఫోన్లు చేసి ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించండి, పరిస్థితిని బట్టి ములుగు జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయండని ఆదేశించారు. డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ అనూష, సూపర్ వైజర్ లక్ష్మి, స్టాఫ్ నర్స్ వైద్య సిబ్బంది ఉన్నారు.

## ఇంటింటికి బీజేపీ ప్రచారం

### పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ అధ్యక్షుడు సమ్మెట శ్రీనాథ్, 23వ డివిజన్ అధ్యక్షుడు తోట సురేష్ అధ్యక్షతన 22వ డివిజన్ లో 14వ బూత్ అధ్యక్షుడు పులి సతీష్, 23వ డివిజన్ లో 18వ, 7వ బూత్ అధ్యక్షులు తరుణ్ కుమార్, చిప్ప విశ్వనాథం ఆధ్వర్యంలో కొత్తవాడ, వాసవి కాలనీ, పోచమ్మ మైదాన్ ప్రాంతంలో ఇంటింటికి బీజేపీ ప్రచారంలో ముఖ్య అతిధిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దళిత వాడాలలో తిరుగుతూ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ను నిండు మనసుతో ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారి నరేంద్రమోడీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు ఎర్రగోళ్ల భరత్ వీర్, జిల్లా కార్యదర్శి ముంద్రాతి వెంకటేశ్వర్లు, జోనల్ ఇంచార్జి తాబేటీ వెంకట్ గౌడ్, బీజేపీ నాయకులు పెద్ది నవీన్, గాదె రవీందర్, విఠల్ బోర, శ్రీధర్, బూత్ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు, బీజేవైఎం యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి ప్రధాని మోడీనే

## బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి



**వరంగల్ వాయిస్, రేగొండ :** బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేళ్ల కాలంలో ప్రధానమంత్రి మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలతో ఎంతో అభివృద్ధి చెందిందని ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. వరంగల్ లోక్ సభ అభ్యర్థి అరూరి రమేష్ గెలుపు కోరుతూ శుక్రవారం ఉమ్మడి రేగొండ గోరికొత్తపల్లి మండలంలో ప్రచారం నిర్వహించిన అనంతరం రేగొండ మండల కేంద్రంలో అధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా కీర్తి రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిషిధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మండల ఇంచార్జి నాగపురి రాజమౌళి గౌడ్ పాల్గొని మాట్లాడారు. ముందుగా సమావేశంలో కీర్తి రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల మోడీ పాలనలో ప్రపంచ దేశాలు గర్వించదగ్గ పాలనతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, రాష్ట్రాల అభివృద్ధి కోసం గ్రామాలలో మౌలిక సదుపాయాలను కల్పించిన ప్రధాని మోడీ మరోసారి ముచ్చటగా మూడవసారి ప్రధాని కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ గత పాలనలో రాష్ట్రాలు ఎంతో వెనుకబడి ఉండగా దేశం కూడా అభివృద్ధికి నోచుకోలేదని ఆమె విమర్శించారు. ప్రధాని మోడీ చేపట్టిన మౌలిక సదుపాయాల వలనే ప్రతి గ్రామంలో పకృతి వనాలు, అమరధామం, డంపింగ్ యార్డులు, వేలాది కిలోమీటర్ల ప్రధాన రహదారులను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎంతో అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు ములుగులో గిరిజన యూనివర్సిటీ, మామునూరు కేంద్రంగా ఎయిర్ పోర్టు నిర్మాణాలు జరుగుతున్నాయని కీర్తి రెడ్డి అన్నారు. ప్రధాని రైతు సంక్షేమం కోసం మూడు విడుదలగా 6000 చొప్పున రుణం, ఆరు కిలోల ఉచిత బియ్యం, ఆయుష్మాన్ భవ పథకంలో పది లక్షలతో వైద్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, అనేక గురుకులాలను ప్రవేశపెట్టిన ఘనత బీజేపీ ప్రధాని మోడీకే దక్కిందని, దేశ సంరక్షణ బీజేపీ పాలనలోనే ప్రజలకు రక్షణగా ఉంటుందని, బీజేపీ వస్తే రాజ్యాంగం మారుస్తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర?త్వం అని కీర్తి రెడ్డి విమర్శించారు. ఉమ్మడి జిల్లా వరంగల్ మరింత అభివృద్ధి చెందాలంటే మన అభ్యర్థి రమేష్ ను అత్యధిక మెజార్టీ 80000 తో గెలిపించి ప్రధానికి మోడీగా ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు లింగంపల్లి ప్రసాద్ రావు, మోత్కుపల్లి బుచ్చిరెడ్డి, గన్ రెడ్డి లింగారెడ్డి, కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, నూతన గోరి కొత్తపల్లి మండల అధ్యక్షుడు నూరుగురి రాజేందర్ రెడ్డి, మండల కార్యదర్శి పెండల రాజు, తూర్పాటి మల్లేష్, రాకేష్, సతీష్, సంతోష్, కౌడగాని రాకేష్, కూరాకుల చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ పంపిణీ




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ ఆధ్వర్యంలో నేషనల్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ అనితారెడ్డి హనుమకొండలోని తన క్యాంప్ ఆఫీస్ లో సుకన్య అను పేద మహిళ కుట్టు శిక్షణ పూర్తి చేసుకుని కుటుంబ ఉపాధి కోసం కుట్టు మిషన్ ఇచ్చి సహాయం చేయమని కోరగా డాక్టర్ అనితా రెడ్డి ఉచితంగా ఉషా కుట్టు మిషన్ అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ పేదరికాన్ని జయించడానికి కుటుంబ పోషణ నిమిత్తం ఉపాధి అవకాశాన్ని ఎన్నుకోవడం సంతోషమని, అందుకే తనకు సహాయం చేయడానికి ముందుకు వచ్చానని తెలిపారు. తన భర్త కరుకాల రాంరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఈ కుట్టు మిషన్ ఇవ్వడం జరిగిందని, పార్టీల పేరిట డబ్బు వృథా చేసే కంటే ఓ కుటుంబాన్ని నిలబెట్టే కార్యక్రమం నిర్వహించడం సంతృప్తి నిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కరుకాల రాంరెడ్డి, రాజన్న, ప్రభాకర్, జగదీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసీ ట్రస్ట్-గాంధీ గుడికి ప్రశంసా పత్రం



**వరంగల్ వాయిస్, వరంగల్:** ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచే లక్ష్యంగా స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వివిధ స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించి గురువారం సాయంత్రం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళాప్రాంగణంలో జరిగిన స్వీప్ ముగింపు కార్యక్రమంలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషి చేస్తున్న వివిధ స్వచ్ఛంధ సంస్థలను అభినందిస్తు ప్రశంసా పత్రాలను అందజేశారు. మహాత్మా గాంధీ చారిటబుల్ ట్రస్ట్ -గాంధీ గుడి ఆధ్వర్యంలో ఓటర్ చైతన్య యాత్ర నిర్వహించినందులకు గాను గాంధీ గుడి జిల్లా కన్వీనర్ పరికిపండ్ల వేణు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకొన్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ గాంధీ గుడి ఆధ్వర్యంలో ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఓటర్ అవగాహన చైతన్య రథాన్ని ఏర్పాటు చేసుకొని హనుమకొండ, వరంగల్, కాజీపేటలో వివిధ కాలనీలు తిరుగుతూ ఓటు హక్కు వినియోగంపై ప్రజలను చైతన్య పరుసస్తూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ, ప్లకార్డులతో ర్యాలీలు నిర్వహించి అనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. స్వీప్ వారు మా గాంధీ గుడి సంస్థ సేవలను గుర్తించి ప్రశంసా పత్రాన్ని అందజేయడం ద్వారా మాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# మతోన్మాద ఫాసిస్టు బీజేపీని ఓడించండి

## రాయల చంద్రశేఖర్ పిలుపు




**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశంలో జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బీజేపీ, దాని మిత్ర పక్షాలను ఓడించి, ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండలోని న్యూ శాయంపేటలో గల నందనార్ మాల కళ్యాణ పరిచయం వేదిక హాల్ లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో “ఎన్నికల జనరల్ బాడీ సమావేశం” జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన సీపీఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా కులగణన చేపట్టలేదన్నారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ ఇప్పటికే నరేంద్ర మోడీ దేశభక్తి, మత భక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలను చాయ్ అమ్మినంత ఈజీగా అమ్మేశాడని, ఇతర దేశాల సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ కంపెనీలు ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో డబ్బులు ఇస్తే చివరికి దేశాన్ని సైతం అమ్మడానికి మోడీ వెనకాడని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ లౌకిక వ్యవస్థకు, ప్రజల ప్రజాస్వామిక హక్కులకు, భిన్నత్వంలో ఏకత్వానికి మోడీ ప్రభుత్వం ప్రమాదకరంగా మారిందని తెలిపారు. పాకిస్తాన్ వద్ద ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో డబ్బు తీసుకొని దేశాన్ని అమ్మిన కూడా దేశ ప్రజలంతా జైశ్రీరామ్ అనాలే తప్ప ప్రశ్నించకూడదనే విధానాన్ని దేశంలో సృష్టిస్తున్నారని, ఒకవేళ ప్రశ్నించిన వాళ్లను కమ్యూనిస్టులుగా, అర్బన్ నక్సల్స్ గా చిత్రీకరిస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, భౌతిక దాడులకు తెగబడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్, ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి, దేశాన్ని మోడీ ఫాసిజం నుంచి రక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, జిల్లా నాయకులు అర్షం అశోక్, అడ్డూరి రాజు, మైదం పాణి, నర్సన్న, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, ధార లింగన్న, మలబోతుల మల్లన్న, భద్రాచారి, కె.రవి, బాలరాజు, స్వామి, ఉప్మా రమేష్, సింగం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.కృష్ణయ్యపై దాడిని ఖండిస్తున్నాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్య సభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్లూరి పవన్ అన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ శ్రీకాకుళంలో ఎన్నికల ప్రచారం నేపథ్యంలో పర్యటిస్తున్న ఆర్.కృష్ణయ్యపై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలన్నారు. రాజ్య సభ సభ్యుడికే రక్షణ లేకుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ దాడి ఆర్ కృష్ణయ్యపైనే కాదు బీసీ వర్గాల పై దాడి జరిగినట్టుగా భావించొచ్చని, ఆర్.కృష్ణయ్య కు మరింత భద్రత పెంచాలని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు చేయడం మానుకోక పోతే రాబోయే రోజుల్లో దాడికి ప్రతి దాడులు ఉంటాయని పవన్ హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని విలీన గ్రామం సీతారాంపురంలో ఇటీవల లాండే రాజేశ్వరరావు అనారోగ్య కారణాలతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మాజీ రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, జుపాక భాస్కర్, నాగూర్ల యువసేన నాయకులు రాకేష్, కైరిక సుధాకర్, మటికె మల్లయ్య, లాండే మల్లయ్య, లాండే కృష్ణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి అలకనంద రాథోడ్‌కు అవార్డు




**వరంగల్ వాయిస్, చిట్యాల :** ప్రముఖ సినీగేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ జన్మదినం సందర్భంగా చేయూత ఫౌండేషన్ చిట్యాల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన అవార్డు కార్యక్రమంలో ప్రముఖ వర్ధమాన భరత నాట్య కళాకారిణి అలకనంద రాథోడ్ జిల్లా స్థాయి అవార్డుని ఫౌండేషన్ చైర్మన్ మ్యాదరి సునీల్ చేతుల మీదుగా అందుకున్నారు. ఇటీవలఉగాది పురస్కారం అందుకున్న మలహర్ మండలం అన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన చిన్నారి బానోత్ అలకనంద రాథోడ్‌కి జిల్లా స్థాయి అవార్డును పొందారు. చైర్మన్ సునీల్ మాట్లాడుతూ చిన్నారి భరత నాట్యంతో పాటు చదువులో గొప్ప శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, కార్యదర్శి జెట్టి శంకర్, ప్రముఖ రచయిత బండి సత్యం, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు..

## కుడా చైర్మన్ ఇనగాల ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** ఉపాధి హామీ కూలీలు కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలిచి .. వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని కడియం కావ్యను గెలిపించాలని పీసీసీ మెంబర్ పరకాల నియోజకవర్గం ఇంచార్జి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శుక్రవారం దామెర, ఆత్మకూరు మండలాల గ్రామాలైన పసరగొండ, కటాక్షపూర్, హౌస్బూజుర్గు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఉదయం నుంచే ప్రజలనుని కలిసి ఆప్యాయంగా పలుకరిస్తూ వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.




# 150 కోట్ల కలెక్షన్లు చేసిన ఆవేశం

ఈ ఏడాది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినీ ఇండస్ట్రీ ఏదైనా ఉంది అంటే మలయాళం మూవీ ఇండస్ట్రీ అని చెప్పక తప్పదు. జనవరిలో భ్రమయుగంతో బ్లాక్ బస్టర్ అందుకున్న మాలీవుడ్ ఆ తర్వాత 'మంజుమ్మల్ బాయ్స్', 'ప్రేమలు', 'దిగోట్‌లైఫ్' సినిమాలతో ఇండస్ట్రీ హిట్‌లను అందుకుంది. అయితే ఈ సినిమాల అనంతరం వచ్చి బ్లాక్ బస్టర్‌గా నిలిచిన మరో చిత్రం 'ఆవేశం'. పుష్ప నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో వచ్చిన ఈ చిత్రం ఏప్రిల్ 11న విడుదలై ఇప్పటివరకు దాదాపు రూ.150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. గ్యాంగ్‌స్టర్ కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రానికి ఫేమ్ జీతూ మాధవన్ దర్శకత్వం వహించారు. అయితే థియేటర్‌లో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్‌లో ఈ సినిమా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.










# సరికొత్త కథలతో..

సరికొత్త కథలతో ప్రయాణం చేయనున్నారు విజయ్ దేవరకొండ. మొదట్నుంచీ ఆయనది అదే పంథానే. అందుకే యువ కథానాయకుల్లో తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపుని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... స్పై థ్రిల్లర్ చిత్రం చేస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ విశాఖపట్నంలో జరుగుతోంది. గురువారం తన పుట్టినరోజుని ఈ సినిమా సెట్లోనే జరుపుకోనున్నారు విజయ్. ఈ సినిమా తర్వాత ఆయన చేయనున్న రెండు సినిమాలు ఇప్పటికే ఖరారయ్యాయి. రవికిరణ్ కోలా దర్శకత్వంలో... గ్రామీణ నేపథ్యంలో సాగే ఓ యాక్షన్ డ్రామా కథలో నటించనున్నారు విజయ్. దిల్‌రాజు నిర్మాత. రాయలసీమ నేపథ్యంలో సాగే పీరియాడిక్ కథతో ఈ సినిమా తెరకెక్కనుంది. ఓ స్పై థ్రిల్లర్, ఓ పీరియాడిక్ కథ, గ్రామీణ నేపథ్యంలో సాగే మరో చిత్రం... ఇలా విభిన్నమైన కథలతో సరికొత్త ప్రయాణం చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు విజయ్ దేవరకొండ. తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకొన్న రవికిరణ్ కోలా దర్శకత్వంలో విజయ్ దేవరకొండ ఓ సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. తాజాగా మూవీ యూనిట్ ఓ పోస్టర్ విడుదల చేసింది. 'కత్తినేనే.. నెత్తురు నాదే.. యుద్ధం నాతోనే..' అంటూ రక్తంతో తడిచిన చేయి ఉన్న పోస్టర్‌ను పంచుకుంది. ఈ డైలాగుతో సినిమాపై అంచనాలు పెరిగాయి. రూరల్ యాక్షన్ డ్రామాగా ఇది తెరకెక్కనుంది. 'టాక్సీవాలా' , 'శ్యామ్ సింగరాయ్'తో మెప్పించిన రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీస్ ఓ సినిమా నిర్మిస్తోంది. వర్కింగ్ టైటిల్‌తో ఓ వీరుడి విగ్రహం ఉన్న పోస్టర్‌ను పంచుకుంటూ ఈ సినిమాను వెల్లడించారు. 1854 నుంచి 1873 మధ్య సాగిన కథగా అర్థమవుతోంది.





# సికిందర్ ఆఫర్ అందుకున్న రష్మిక

స్టార్ హీరోల సరసన అలరిస్తోన్న రష్మిక తాజాగా మరో క్రేజీ ఆఫర్ అందుకున్నారు. బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ సినిమాలో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ఆ విషయాన్ని ఖరారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. 'మీరు ఎన్నో రోజులుగా నా సినిమా అప్‌డేట్స్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మీకోసమే ఈ సర్‌ప్రైజ్. 'సికందర్'తో మీ ముందుకు వస్తున్నాను. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం రావడం ఎంతో ఆనందంగా, గౌరవంగా ఉంది' అని పేర్కొన్నారు. ఇది ఆమె 25వ సినిమా కావడం విశేషం. తమిళ దర్శకుడు ఎ.ఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రమే 'సికందర్'. సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మొదట కియారా అడ్వాణీ కథానాయికగా ఎంపికైనట్లు వార్తలు వచ్చాయి. తాజాగా రష్మికను తీసుకున్నట్లు టీమ్ పోస్ట్ పెట్టింది. భావోద్వేగాలతో కూడిన యాక్షన్ చిత్రమిదని, సామాజిక అంశం కూడా ఉంటుందని తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మురుగదాస్ తెలిపారు. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. 'పుష్ప'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రష్మిక ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నారు. ధనుష్, నాగార్జున ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న 'కుబేర'లో నటిస్తున్నారు. 'రెయిన్ బో', 'ది గర్ల్‌ఫ్రెండ్' వంటి నాయికా ప్రాధాన్యమున్న సినిమాల్లో మెరవనున్నారు. వీటితో పాటు 'పుష్ప ది రూల్'లో శ్రీవల్లిగా ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించండి

## పేదల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్

## రాజ్యాంగాన్ని మారుస్తానన్న వారిని తరిమికొట్టాలి

## వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మీ ఇంటి బిడ్డగా నిండు మనసుతో నన్ను ఆశీర్వదించి భారి మెజార్టీతో గెలిపిస్తే వరంగల్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని సమస్యలకు పరిష్కారం చూపిస్తానని వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవాలన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని ఘనపూర్, చిట్యాల, టేకుమట్ల మండల కంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో లక్ష మెజారిటీ అందించి గండ్ర సత్యనారాయణ పేరు నిలబెట్టాలన్నారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. పేదల అండ నిలిచేది కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అన్నారు. రాజ్యాంగాన్ని మార్చుతా, రిజర్వేషన్లు తొలగిస్తా అంటున్న బీజేపీ తరిమికొట్టాలన్నారు. ఇప్పటికే ఒక చేయి గెలిచింది.. మరో చేయిని గెలిపించాలని ఆమె కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో దొమ్మటి సాంబయ్య, రామ్ నర్సింహా రెడ్డి, రాం నర్సింహా రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సుందరయ్యనగర్‌లో..

భూపాలపల్లి జిల్లా సుందరయ్య నగర్ లోని సీపీఎం గుడిసెవాసులతో



నిర్వహించిన సమావేశంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణతో కలిసి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. పదేళ్ల మోడీ రాక్షస పాలనలో అన్ని వర్గాలకు నష్టం జరిగిందన్నారు. అర్హులైన పేదలకు పట్టాలు ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. 35 ఏళ్ల తరువాత వరంగల్ లోక్ సభకు ఒక మహిళ పోటీ చేసే అవకాశం వచ్చిందన్నారు. మీ కష్ట సుఖాల్లో తోడుగా ఉంటా..ఆదరించి భారి మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఎం కార్యదర్శి సాయన్న, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘం నాయకులు, సీపీఎం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బీజేపీలను చిత్తుగా ఓడించాలి

## ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఆరు గ్యారెంటీల పేరుతో అసత్య ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చి వాటిని అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్, తెలంగాణ అభివృద్ధిపై చిన్నచూపు చూసిన బీజేపీని చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు బీఆర్ఎస్ లో అన్ని పదవులు అనుభవించి పార్టీకి నమ్మకద్రోహం చేసిన మోసగాళ్లని ఆరోపించారు. వారికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ఖిలా వరంగల్ కోటలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ లో అన్ని పదవులు అనుభవించి మోసం చేసిన కడియం శ్రీహరికి బుద్ధి చెప్పాలంటే ఆయన కుమార్తె కావ్యను చిత్తుగా ఓడించాలన్నారు. రాజకీయ వారసత్వం కోసం కన్నతల్లి వంటి బీఆర్ఎస్ కు ద్రోహం చేసిన ఆయనకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఎన్ని ప్రలోభాలు పెట్టినా కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తే.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఐదు నెలల్లోనే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు, 60 మోసాలతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కారు పేదలకు ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, తులం బంగారం, రైతుబంధు, రైతు బీమా, చేనేత బీమా, గర్భిణులకు కిట్, మహిళలకు రూ.2,500 అడ్రస్ లేకుండా పోయాయని విమర్శించారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలు, ఎన్నికల ముందు కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు కార్యరూపం దాల్చాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి పేదింటి బిడ్డ డాక్టర్ సుధీర్ కుమార్ ను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఎండీ మసూద్, డాక్టర్ హరిరమాదేవి, కార్పొరేటర్ లు సోమిషెట్టి ప్రవీణ్, బోగి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకుందాం..

## అది అందరి బాధ్యత

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఓటు హక్కును వినియోగించుకోవడం మన అందరి బాధ్యతగా గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం వరంగల్ బస్ స్టేషన్ లో ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రయాణ ప్రాంగణ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ఫోటో తీసుకోవడంతో పాటు ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్ లు (ఆర్ పి) వైద్య సిబ్బందిచే బస్టాండు నుంచి రైల్వే స్టేషన్ వరకు ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, డీఎంహెచ్ ఓ వెంకటరమణ, డీపీఆర్ ఓ అయూబ్ అలీ, సీడీపీఓ విశ్వజ, తహసిల్దార్ ఇక్బాల్, వరంగల్




(తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోల రాజేష్ కుమార్ గౌడ్, డిపో మేనేజర్ లు మోహన్ రావు, సురేష్ మెడికల్ అధికారులు డాక్టర్ మానస, డాక్టర్ అర్చన, డాక్టర్ పల్లవి, డాక్టర్ అఖిల్, టీఎంసీ రమేష్, సీనియర్ సిటిజన్ లు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, మల్లారెడ్డి, సంజీవ రెడ్డి, సీఓలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ధ్వజారోహణం

## భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని సుప్రసిద్ధ శ్రీ భద్రకాళీ దేవస్థానంలో పది రోజులపాటు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్న శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం ఘనంగా ధ్వజారోహణం నిర్వహించారు. ధ్వజారోహణానికి ముందుగా చతుస్తానర్చన నిర్వహించిన ఆలయ అర్చకులు అనంతరం భేరీ పూజ జరిపి భేరితాడనం, దేవత ఆహ్వానాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కాగా ప్రతీ సంవత్సరం మాదిరిగానే తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం 400 మందికి అన్నదానం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com